

శావల్యాపురంలో అంబేద్కర్‌కు నివాళి ర్పిస్తున్న స్థానికులు



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దళితుల జీవితాల్లో వెలుగు నింపిన డాక్టర్ అంబేడ్కర్



అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నరేంద్రరెడ్డి



రొంపిచర్లలో నివాళి అర్పిస్తున్న మాజీ సర్పంచ్ చక్రారెడ్డి



నరసరావుపేట వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

- కొనియాడిన వైఎస్సార్‌సీపీ నాయకులు
- పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు
- వేర్వేరు ప్రాంతాల్లో అభిమానుల నివాళులు

నరసరావుపేట: దేశంలో దళితుల జీవితాలలో వెలుగు నింపిన ప్రపంచ మేధావి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. సోమవారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కందుల ఎజ్రా, ఎస్టీ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ పాలపర్తి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: రాజ్యాంగ రూపకర్త డాక్టరు బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు మాజీ సర్పంచ్ జుజ్జూరి ఐరామమూర్తి అన్నారు. సోమవారం డాక్టరు బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు శావల్యాపురం, ముండ్రువారిపాలెం, చినకంచెర్ల, వేల్పూరు, కారుమంచి, కనమర్లపూడి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.

బొల్లాపల్లిలో...

బొల్లాపల్లి: అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135 జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో విగ్రహ నిర్మాణ కమిటీలో పలువురు మాట్లాడారు. కార్యక్రమంలో వి.కోటానాయక్, పి.సునీల్, వై.వెంకటేశ్వరరావు, ఎంపీపీ బత్తి రాములు, మేడం రమేష్, కిన్నెర దేవయ్య, పి.మన్నెయ్య, వి.హనుమానాయక్ పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: సమసమాజ స్థాపనే అంబేద్కర్ లక్ష్యమని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఎన్ఆర్‌టీ సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ దరియావలి, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కందుల శ్రీకాంత్, నాయకులు కొచ్చెర్ల కిషోర్, బండారు వీరయ్య, జయకుమార్, కొండవీటి ఆంజనేయులు, మైలా రాజేష్, గోపతోటి జాన్, చింతపల్లి విల్సన్, సాపా సైదావలి, షేక్ సుభాని, కొప్పు రావూరి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో

వినుకొండ: వినుకొండ న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ఎం. మహతి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ మీసాల శ్రీనివాసరావు, సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్‌ఖాన్, పీవీ రమణారెడ్డి, శేఖర్ బాబు, వి.శివశంకర్‌బాబు, పీజే లూకా, ఎన్. రామకోటేశ్వరరావు, పి. సైదారావు, వై.శ్రీనివాసరావు, సీహెచ్‌ఎల్.ఎన్.మూర్తి, ఎస్‌కే సిద్దయ్య, బి. శ్రీనివాసరావు, ఎం.ఎలీషా బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, గుమస్తాలు పాల్గొన్నారు.



వినుకొండలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్జి ఎం.మహతి

ఎస్సీ, ఎస్టీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఎస్సీ, ఎస్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో కనిపించని వేడుకలు

వినుకొండ: దేశ వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తే వినుకొండ ఆర్టీసీ బస్టాండ్‌లో మాత్రం ఎక్కడ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించలేదు. దీనిపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

వినుకొండ : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు నడుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

రాజ్యాంగాన్ని ప్రజలే కాపాడుకోవాలి

నరసరావుపేట ఈస్ట్: దేశ ప్రజలందరికీ సమాన హక్కులు ప్రసాదిస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగాన్ని ప్రజలే కాపాడుకోవలసి వస్తున్నదని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాదు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా భగత్‌సింగ్ వర్ధంతి మార్చి 23 నుంచి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వరకు చేపట్టిన ప్రజా ప్రచార ఆందోళన సోమవారం ముగిసింది.

బీజేపీ నాయకుల నివాళి

నరసరావుపేట: దేశానికి దిక్సూచిగా ముందు తరాలకు ఆదర్శంగా జన్మించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో పూల మాల వేసిన ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మేకం మధుబాబు, జాతీయ కౌన్సిల్ మెంబర్ వల్లెపు కపారావు, జిల్లా సంయోజక్ చిరుమామిళ్ల అదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి కృష్ణమోహన్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు మైలవరపు సుబ్బారావు, మాజీ అసెంబ్లీ కో కన్వీనర్ కాటా అంజనరెడ్డి, జిల్లా సీనియర్ నాయకుడు కాకుమాను కోటేశ్వరరావు తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

నరసరావుపేటలో...

నరసరావుపేట ఈస్ట్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్.వి.రామిరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలోఎస్‌టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.చంద్రజిత్ యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్.ఎం.సుభాని, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.గంగాధరబాబు, జిల్లా ఆర్థిక కార్యదర్శి ఏ.ఏమండీ తదితరులు పాల్గొన్నారు.

అలాగే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు మానం.సుబ్బారావు, కార్యదర్శి సి.సి. ఆదెయ్య, కోశాధికారి ఎంఎస్ఆర్‌కె ప్రసాదు, జాయింట్ సెక్రటరీ పచ్చల నాగభూషణం తదితరులు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నరసరావుపేట: స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నాయకులు షేక్ మహబూబ్ బాష, సీదా కృష్ణ, కంచర్ల ఇమ్మానుయేల్, రాఘవరపు శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసరావుపేట: మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి(ఎంఆర్‌పీఎస్ఎస్) ఆధ్వర్యంలో సోమవారం గడియారం స్థంభం సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ నాయకులు గుండాల ప్రభుదాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రమణరావు, పట్టణ నాయకులు మల్లెల మధు, ఈపూరు మండల నాయకులు ఎం.పెదగురవయ్య, దావులూరి రమేష్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ బొల్లెద్దు చిన్న

విగ్రహాలు ఏర్పాటుచేయాలి

నరసరావుపేట: ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వమే ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్‌పాల్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గం వర్కింగ్ అధ్యక్షుడు విస్తాలా జయరావు అధ్యక్షతన పట్టణంలోని బాపనయ్య నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

నరసరావుపేట: దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి(డీబీహెచ్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదారమేష్‌కుమార్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. అలాగే విద్యుత్‌శాఖ సూపరింటెండ్ ఇంజనీర్ కార్యాలయంలో సోమవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో...

చిలకలూరిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో న్యాయమూర్తి నరేంద్రరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జీవీఎస్ ప్రసాద్, పమిడి రాజ్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు దాసరి చిట్టిబాబు, ఆర్ వెంకటేశ్వరరావు, రామకృష్ణ, హుస్సేన్, కొడాలి నాగేశ్వరరావు, పోతుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు. గార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో అండేడ్కర్ జయంతిని సంస్థ కార్యాలయంలో నిర్వహించారు.

అంబేడ్కర్ స్మృతివనంకు ప్రైవేటు టెండర్లు పిలవటం సిగ్గుచేటు

నరసరావుపేట: విజయవాడ పీడబ్ల్యూడీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్మృతి వనాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి టెండర్లు పిలవడం సిగ్గుచేటని కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని గడియార స్తంభం సెంటర్‌లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కుల నిర్మూలనా పోరాట సమితి (కేఎన్‌పీఎస్), ప్రగతిశీల కార్మిక సమాఖ్య, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం(పీడీఎం), బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణ మాట్లాడుతూ టీడీపీ కూటమి నాయకులు అంబేడ్కర్ రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తూ దళిత, పీడిత కులాల, మత మైనారిటీల, మహిళల హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేసి కార్పొరేట్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి బతకాలని మార్గదర్శి-బంగారు కుటుంబం, పీ-4 వంటి పథకాన్ని సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. వందల సంవత్సరాలుగా ముస్లింలు తమ ఆస్తుల రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న వక్ఫ్ బోర్డును సవరణ పేరుతో చట్టం చేసి ముస్లింల వేల కోట్ల స్థిర, చరాస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే లక్ష్యంగా ఉన్న కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి ముస్లిం సోదరులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలన్నారు. గొల్లపూడి చిన్న ప్రసాద్, జక్కా బ్రహ్మయ్య, చలంచర్ల అంజి, కంబాల ఏడుకొండలు, ఎస్ కె షరీఫ్ (ప్రగతిశీల కార్మిక సమాఖ్య) నల్లపాటి రామారావు (పీడీఎం) పాల్గొన్నారు.



అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న కేఎన్‌పీఎస్, ప్రజాసంఘాల నాయకులు

కవి, రచయిత ‘అచ్చుల‘ కు అవార్డు బహూకరణ

రొంపిచర్ల: మండలంలో సంతగుడిపాడు గ్రామానికి చెందిన కవి, రచయిత అచ్చుల వెంకట సుబ్బారావుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు దక్కిందని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 13న గుంటూరు ఏసీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కె.ఎస్. లక్ష్మణరావు చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నానన్నారు. ఉపాధ్యాయుడిగా విద్యారంగానికి, కవి, రచయితగా సాహిత్య రంగానికి, సామాజిక కార్యకర్తగా గ్రామానికి చేసిన సేవకు ఈ అవార్డుకు ఎంపికయ్యానన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డుకు పొందిన కవి, రచయిత అచ్చుల వెంకట సుబ్బారావును ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు.

18న విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం

యడ్లపాడు: ఉన్నవ గ్రామంలో శ్రీశక్తి పీఠంలో పలు దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి సేవ కమిటీ, గ్రామ పెద్దలు తెలిపారు. ఏప్రిల్ 16వ తేదీ నుంచి ఉన్నవ గ్రామ పొలిమేర వీధిలో ఉన్న ఈ నిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి పీఠంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. 18న ఉదయం 8:14 గంటలకు నీలంపాటి శ్రీలక్ష్మి అమ్మవారు, గణపతి, ఆంజనేయ, నాగేంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని, మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్నదానం ప్రారంభం అవుతుందని వివరించారు.

- **వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ**

వినుకొండ : వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరులు శాంతి ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా ముస్లిం మైనార్టీ విభాగం అధ్యక్షులు పీఎస్ ఖాన్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి శివయ్యస్థూపం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెక్యులర్ భారతదేశంలో మత విశ్వాసాలను కూడా గౌరవించాలని, అందరికీ ఆమోదయోగ్యంగా ఉన్న బిల్లును ప్రవేశపెట్టాలని ముస్లింల మనోభావాలకు వ్యతిరేకంగా ఏర్పాటైన బిల్లుని వ్యతికిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

- **అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం**

చిలకలూరిపేట: అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎస్ కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్ని మాపక శాఖ వారోత్సవాలను ప్రారంభించారు. ముందుగా విధి నిర్వహణలో మరణించిన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. అగ్నిమాపక పరికరాల ప్రదర్శన ఏర్పాటు చేయడంతో పాటు, అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగాక బాధపడేకన్నా అవి జరగకుండా జాగ్రత్తలు పాటించడమే ఉత్తమమన్నారు.

- **ఉచిత యోగ శిక్షణ శిబిరం**

నరసరావుపేట ఈస్ట్: శ్రీ వెంకటేశ్వర యోగ సేవాకేంద్రం నరసరావుపేట శాఖ ఆధ్వర్యంలో 5వ గ్రామీణ ఉచిత యోగ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. రావిపాడురోడ్డులోని ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన శిబిరం 28రోజుల పాటు కొనసాగుతుందని శిబిర నిర్వాహక యోగాచార్యులు జల్లి శ్రీనివాసరావు తెలిపారు. అభ్యాసకులు మరో 5 రోజుల పాటు శిబిరంలో చేరే అవకాశం ఉంటుందన్నారు. శిబిరంలో 42 యోగ భంగిమలు, సూర్య నమస్కారాలు, ధ్యానం, ఆహార నియమాలు బోధించనున్నట్లు వివరించారు. యోగాసనాల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు, గుండె జబ్బులు, థైరాయిడ్ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. వివరాలకు 9247191553 నెంబరులో సంప్రదించాలని కోరారు.

సంక్షిప్త వార్తలు

- **తెలప్రోలు మృతి పార్టీకి తీరని లోటు**

శావల్యాపురం: మండలంలోని గంటావారిపాలెం గ్రామానికి చెందిన సీనియర్ వైస్సార్ సీపీ మండల నాయకులు మాజీ మార్కెటు యార్డు సభ్యులు తెలప్రోలు రాఘవేంద్రరావు (70) మరణం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆవేదన చెందారు. సోమవారం గుండెపోటుతో స్వగృహంలో తుది శ్వాస విడిచిన తెలప్రోలు మృతదేహాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పార్టీలో కీలక పాత్ర పోషించి అందరి మన్ననలు పొందారని, 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన ఆయన మరణం వైఎస్సార్ సీపీకి తీరనిలోటన్నారు. మాజీ ఎమ్మెల్యేలు, బొల్లా బ్రహ్మనాయుడు, మక్కెన మల్లిఖార్జునరావు, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ గుత్తా కోటేశ్వరరావు, మండల కన్వీనర్ భీమని అంకారావు, ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, మాజీ సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, కాపు యువజన అధ్యక్షులు కర్ణా శ్రీనివాసరావు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలల వేసి ఘన నివాళి అర్పించారు.

- **రైతు సేవా సిబ్బంది అందుబాటులో ఉండాలి**

నూజెండ్ల: అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పోలాలను వ్యవసాయ సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని ఏడీఏ రవిబాబు అన్నారు. మండలంలోని గాంధీనగర్, తిమ్మాపురం,సాయినగర్ గ్రామాలలో దాళవాగా వేసిన వరి, మిరప, అపరాల పంటలు ఆదివారం కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంట పొలాలను సోమవారం ఆయన పరిశీలించారు. వడగండ్ల వానకు గింజలు రాలిపోయాయని తద్వారా దిగుబడులు తగ్గుతాయని రైతులు వాపోయారు. రైతులతో ఏడీఏ రవిబాబు ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పంట నష్టం వివరాలు అధికారులకు పంపుతామని, రైతు సేవా సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటారని వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. పంట నష్టపోయిన వివరాలు నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

క్షేత్ర సందర్శనలో ఏఇఓ ఎలీషా, సిబ్బంది సునీత కుమారి, అశోక్, నర్రా శ్రీనివాసరావు ఉన్నారు.

మహిళా కానిస్టేబుల్‌కు శ్రీమంతం

వినుకొండ: పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ సావిత్రికి సీఐ శోభన్ బాబు, ఎస్ఐలు స్వర్ణలత, షమీర్ బాషా, సత్యనారయణ, స్టేషన్ సిబ్బంది శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా సావిత్రికి సిబ్బంది బట్టలు, గాజులు, పసుపు కుంకుమ మిఠాయిలు, పండ్లు అందజేశారు. స్టేషన్ సిబ్బంది కుటుంబ సభ్యులుగా శ్రీమంతం నిర్వహించడంతో సావిత్రి సంతోషం వ్యక్తం చేసి సిబ్బంది ఆశీస్సులు తీసుకున్నారు.

- **శాంతియుత వాతావరణం నెలకొనాలి**

బొల్లాపల్లి: రాజకీయ వైష మ్యాలకు గొడవలకు తావు లేకుండా గ్రామస్తులు కలిసిమెలిసి జీవించాలని వినుకొండ రూరల్ సీఐ బి.పభాకర్ అన్నారు. మండలంలోని మూగచింతల పాలెం గ్రామంలో సోమవారం సాయంత్రం పోలీస్ చట్టాలు, నేరాలుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇటీవల తరచుగా దొంగతనాలు, సైబర్ నేరాలు జరుగుతున్నాయని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బండ్లమోటు ఎస్సై ఏ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

- **విరిగిపడిన విద్యుత్ స్తంభాలు**

నాదెండ్ల: వడగండ్లు, ఈదురు గాలులతో కురిసిన వర్షానికి విద్యుత్ స్తంభాలు విరిగిపడి విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఏర్పడిన సంఘటన గణపవరం గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గణపవరం-కావూరు డొంక రోడ్డులో వీరాంజనేయస్వామి ఆలయం సమీపంలో తాటి చెట్లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో రెండు స్తంభాలు విరిగిపడగా, మరో రెండు స్తంభాలు నేలకు ఒరిగాయి. సినిమా హాలు రోడ్డులో ఒక కరెంటు స్తంభం, అంబేద్కర్ కాలనీలో మరో కరెంటు స్తంభాలు విరగటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది సోమవారం ఉదయం స్తంభాలను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.